

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 9 అక్టోబరు 2025 పేజీలు 8





# స్థానిక సమరంపై ఉత్కంఠ

- నేడు తేలనున్న కోర్టు తీర్పు
- నామినేషన్లకు సిద్ధమైన నేతలు
- కాంగ్రెస్ శ్రేణులను అప్రమత్తం చేసిన అధిష్ఠానం

**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి ఉత్కంఠత నెలకొంది. 42 శాతం బిసి రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటించి జిఓ జారి చేసింది. గవర్నర్ అమోదం లేకుండా రిజర్వేషన్లు ఎలా ప్రకటిస్తారు అని కొంతమంది కోర్టుకు వెళ్ళారు. సుప్రికోర్టుకు వెళ్ళగా కింది కోర్టు అయిన హైకోర్టులోనే తెల్చుకోవాలని ఆదేశించడంతో ప్రస్తుతం రిజర్వేషన్ల పిటీషన్ హైకోర్టు పరిధిలో ఉంది. ఈ నెల 8వ తేదీన రిజర్వేషన్ల అంశంపై కోర్టు తీర్పు వెలువడాల్సి ఉంది. అయితే రేపటికి అంటే 9వ తేదీని నాటి తీర్పు వాయిదా వేశారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బిసి రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు జరుగుతాయా? లేదా అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. కోర్టు తీర్పు ఎలా ఉన్నా కాం గ్రెస్ అధిష్ఠానం పార్టీ శ్రేణులను స్థానిక సమరానికి సిద్ధం చేసింది. అన్ని జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు టిపిసిసి

మిగతా 2లో

### ఉమ్మడి జిల్లాలో జడ్‌పిల రిజర్వేషన్ల వివరాలు..

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 5 జిల్లా పరిషత్‌లు ఉన్నాయి. బిసిల రిజర్వేషన్ల అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్‌కు బిసి మహిళ, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్‌కు బిసి మహిళ, నారాయణపేట జిల్లా పరిషత్‌కు జనరల్ మహిళ, గద్వాల జిల్లాకు ఎస్సీ జనరల్, వనపర్తి జిల్లాకు బిసి మహిళ స్థానాలకు రిజర్వ్ చేశారు. దీంతో ఆయా స్థానాల్లో పోటీ చేసేందుకు వివిధ సామాజిక వర్గాలు సిద్దమైయ్యాయి. మొత్తానికి ఉమ్మడి జిల్లాలో బిసిలకు 32 చొప్పున జడ్‌పిటిసి, యంపిటిసి స్థానాలు కెటాయించారు.

## ఎంపిటీసీ, జెడ్పీటీసీ

# ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

- తొలి విడతలో 115 ఎంపీటీసీ, 10 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
- మోడల్ ప్రవర్తనా నియమావళి అమలుపై కఠిన చర్యలు సూచన
- నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రత్యేక దృష్టి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (%వాజుజ%) ఐ. రాణి కుముదిని ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి విడతలో జరిగే ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లాఅండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మొదటి విడతలో జరిగే ఎన్నికల నిర్వహణ ఎంపీటీసీ (మండల పరిషత్ టెర్మినల్ కమిటీ), జడ్పీటీసీ (జిల్లా పరిషత్ టెర్మినల్ కమిటీ) తొలి దశలో %వీూజ,గాుజ% ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్లును ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ పరిస్థితుల పర్యవేక్షణ వంటి అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 2లో

## బాధ్యతారహితంగా వ్యవహరిస్తే..

# చర్యలు తప్పవు

- రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. ఈ సారి వరి కొనుగోళ్ల ప్రక్రియలో ఎవరైనా బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ మీటింగ్ హాల్‌లో జిల్లా పౌర సరఫరా శాఖ - సంస్థ ఆధ్వర్యంలో 2025 - 26 వానాకాలం (ఖరీఫ్) వరి ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్ వరిధాన్యం కొనుగోళ్లకు సంబంధించింది వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఫ్యాక్స్, పోలీసు, ఆర్టీఓ, మార్కెటింగ్, మెప్మా అధికారులు సమన్వయంతో ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు నిబంధనల మేరకు సక్రమంగా నిర్వహించాలని ఆమె సూచించారు. అయితే సమావేశాల్లో చర్చించేది వేరు.. క్షేత్రస్థాయిలో జరిగేది వేరు అని ఈసారి మాత్రం గతసీజన్‌లో జరిగిన పొరపాట్లకు తావు ఇవ్వకుండా అధికారులంతా జాగ్రత్తగా ఉండి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సజావుగా కొనసాగించాలన్నారు. గత సీజన్‌లో రూ. 460 కోట్ల వరి ధాన్యాన్ని జిల్లా రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని, ఈ సీజన్‌లో ఇంకా పెరిగే అవకాశం ఉందని ఆమె చెప్పారు. కొనుగోళ్లలో నిబంధనలు పాటించకపోతే శాఖా పరమైన చర్యలు ఉంటాయని పునరుద్ఘాటించారు. జిల్లాలోని అన్ని కేంద్రాల పైడిఆర్డిఏ, డిసిఒ పర్యవేక్షణ ఉండాలన్నారు. మండల మానిటరింగ్ కమిటీ రోజూ కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల బాధ్యతలు లేని అధికారులంతా కొనుగోలు కేంద్రాలను పరిశీలించాల్సిందేనని కలెక్టర్ తేల్చి చెప్పారు. ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఈ సారి ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, తదితర సంస్థల ద్వారా 110 వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటా ఎంట్రీ లో పొందుపరచాలన్నారు. కొనుగోలు రవాణా, డ్రై మిషన్, ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, మ్యాచ్చర్స్, ఆటోమేటిక్ జాలి మిషన్లు, ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో కనీస వసతులైన మంచినీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్యాడి సెంటర్లను ఎత్తైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను, హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బుల ను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. సదస్సులో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ ఈ నెల రెండో వారంలో

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
9 అక్టోబరు 2025

## స్థానిక సమరంపై ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ దిశా నిర్దేశం చేశారు. ఖచ్చితంగా ప్రభుత్వాకి అనుకూలంగా తీర్పు వస్తుందని బరోసా కల్పించడంతో పాటు ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. దీంతో నేటి నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని నేతలు ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. మరో ప్రక్క జడ్పిటిసి, యంపిటిసి, సర్పంచ్ ఎన్నికలను దశల వారిగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించడంతో ఇక ఎన్నికల రణరంగంలో దిగి తమ అదృష్టాన్ని పరిక్షించేందుకు నాయకులు ఆసక్తి చూపిస్తున్నారు.

## బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో వరి కొనుగోళ్లు ప్రారంభం అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదికను బట్టి తెలిసిందని, అంతలోపు కేంద్రాల ఏర్పాటు, వసతి సౌకర్యాలు, గన్నీ సంచుల నిల్వ, అందుబాటులో టార్పా లిన్లు ఉంచుకోవాలన్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అన్నారు. గత సీజన్‌లో జిల్లాలో 190 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఈ ఖరీఫ్‌సీజన్‌లో 312వేల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని ఆయన తెలిపారు. గత సీజన్ కంటే అదనంగా 112 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే ఆస్కారం ఉందన్నారు. కేంద్రాల నుంచి ధాన్యం బస్తాల నుంచి రైస్ మిల్లులకు చేరవేసేందుకు ఈ సారి ముగ్గురు కాంట్రాక్టర్లు 60 చొప్పున లారీలను అందుబాటులో ఉంచుతారని, ముందుగానే లారీల లిస్టుఇస్తే ఆర్టీవో అధికారులతో పరిశీలింప చేయిస్తామని ఆయన చెప్పారు. కొనుగోళ్లలో ముఖ్య భూమిక పోషించే ఏఈఓలు తమ తమ పరిధిలో హార్వెస్టర్ల తో ఒక సమావేశం నిర్వహించి ఏ ప్రాంతంలో వరి కోతకు వచ్చిందనే వివరాలు తెలుసుకుంటే సమస్య ఉండదని అదనపు కలెక్టర్ సూచించారు. మొత్తానికి రైతు కొనుగోలు కేంద్రానికి వచ్చి ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం విక్రయించి, రైతు ఖాతాలో డబ్బు జమ చేసే ప్రక్రియ ను సజావుగా కొనసాగించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ఆదిత్య, ఆర్డీవో రామచందర్ నాయక్, డిఆర్‌డిఓ మొగులప్ప, డీ ఎస్పీ నల్లపు లింగయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా పౌర సరఫరాల అధికారి బాల్ రాజ్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ సైదులు, ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, డీసీఓ,సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు, ఐకెపి, మెప్మా, ప్యాక్స్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

తొలి విడుదల జరిగే ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సజావుగా సాగేందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లకు ఎస్పీలకు పలు సూచనలు సలహాలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో తొలి విడతలో జరిగే 115 ఎంపీటీసీ, 10 జడ్పిటిసి స్థానాలకు జరిగే ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియనుసజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులను అందించి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎంపిటిసి, జడ్పిటిసి లకు సంబంధించి మొదటి విడతలో 115 ఎంపిటిసి స్థానాలకు, 10 జెడ్పిటిసిలు, స్థానాలకు జరిగే ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఎన్నికల నిర్వహణలో బాధ్యతలు నిర్వహించే రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగిందని, ప్రతి మండల కేంద్రంలో నిర్వహించే ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన ప్రక్రియను తాను అధికారులు సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నేడు ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు.

## రేపు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చిన్నపిల్లలకు

## ఉచిత గుండె పరీక్షల శిబిరం

**పాలమూరు సూర్య న్యూస్:** సిద్దిపేటకు చెందిన శ్రీ సత్య సాయి సుజల స్రవంతి ట్రస్టు ఆధ్వర్యంలో రేపు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చిన్నపిల్లలకు ఉచిత గుండె పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పద్మజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నపిల్లలకు వివిధ రకాల గుండె సంబంధిత సమస్యలను గుర్తించి శ్రీ సత్య సాయి సంజీవని ఆసుపత్రిలో ఉచిత శాస్త్ర చికిత్సలు చేయనున్నారని జిల్లా ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రకట నలో కోరారు.

# ఫిట్స్‌ను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం

**- మందులతో తగ్గదు -ఆపరేషన్‌తో నయం**

**- ఎస్ఎంవి ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు**

**- న్యూరో సర్జన్ డాక్టర్ రఘు సామల**






**పాలమూరు సూర్య న్యూస్:** ఫిట్స్‌ను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్ మెదడు, వెన్నెముక, మూర్ఛ వ్యాధి వైద్య నిపుణులు, న్యూరో సర్జన్ డాక్టర్ రఘు సామల అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎంవి మల్టీస్పెషల్టి ఆసుపత్రిలో ఉచిత మూర్ఛ వ్యాధి న్యూరో శిబిరం నిర్వహించిన సందర్భంగా మెడికల్ న్యూరో డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు, పని ఒత్తిడి, వ్యసనాలు వంటి కారణాలతో మూర్ఛ వ్యాధి సమస్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మూర్ఛ వ్యాధి పట్ల అవగాహన అవసరమని, తక్షణమే వైద్యులను సంప్రదించడం వల్ల త్వరగా కోలుకునే అవకాశం ఉందన్నారు. మూర్ఛ వ్యాధికి అధునాతన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మూర్ఛ అనేది నిమిషం నుండి అరగంట వరకు ఉండొచ్చని,ఏ వయసు వారికి, ఏ రకంగా అయినా రావచ్చన్నారు. కేవలం మందులతో తగ్గే అవకాశం ఉండదు అని, వైద్యం అందించడం ద్వారా జాగ్రత్తగా కంట్రోల్ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఫిట్స్ వైద్యం సేవలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐజీ ఆసుపత్రి ఆధ్వర్యంలో కొత్తగూడెం, వనపర్తి, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. తాము నిర్వహిస్తున్న శిబిరాలకు విశేష స్పందన వస్తుందన్నారు.జ్వరం సందర్భంగాచిన్నపిల్లలకు వచ్చే ఫిట్స్ పట్ల ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఎస్ఎంవి ఆసుపత్రిలో 24 గంటలు ఎమర్జెన్సీ, ఐసీయూ, ఎన్ఐసియు, ఓటి, ఫార్మసీ, ఈసిజి, యుఎస్‌జి వంటి అధునాతన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు. ఎస్ఎంవి ఆస్పత్రి ఎండి డాక్టర్ రమేష్ గౌడ్, డాక్టర్ కార్తీక్,డాక్టర్ రాజేష్ సమన్వయంతో నిర్వహించిన ఉచిత మూర్ఛ వ్యాధి న్యూరో శిబిరంలో పాల్గొన్న రోగులకు న్యూరోలాజికల్, వెన్నెముక, ట్రామా మేనేజ్మెంట్, జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్స్ గైనకాలజీ సంబంధిత సమస్యలతో పాటు రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

**- సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం - 42% రిజర్వేషన్ పేరుతో బీసీలను మోసం**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలి - మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** అబద్ధపు హామీలతో ప్రజలను బురిడీ కొట్టించి కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే, నియోజవర్గ ఇన్చార్జ్ జైపాల్ యాదవ్ ఆరోపించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ అమలు కాని సంక్షేమ పథకాలు ప్రజలకు ఆశపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు, గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఆయన మండిపడ్డారు, సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం విఫలమైంద న్నారు, ప్రజా పాలనలో దోచుకోవడం-దాచుకోవడమే తప్ప చేసింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. నల్లమల్ల పులిబిడ్డగా చెప్పుకులే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాకు చేసిందేమీ లేదని ఆయన పేర్కొన్నారు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరును నామకరణం చేశారే తప్ప ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నిధులు కేటాయించకపోగా తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. కెసిఆర్ పాలనలో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రూ. 27. 500 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ధరణి రద్దుచేసి భూభారతి తీసుకువచ్చి ముఖ్యమంత్రి కుటుంబం, మంత్రులు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు, బీసీ ప్రజలు నమ్మాలని కామారెడ్డి డిక్లరేషన్ లో బిసి ముఖ్యమంత్రితో రిజర్వేషన్ పై ప్రకటన చేశారని ఆయన తెలిపారు. 42% రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఆరు గ్యారెంటీలతో ప్రజలను ఆగం చేశారని, మళ్లీ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు, అమలు చేయని ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు బిఆర్ఎస్ పార్టీ ముద్రించిన బాకీ కార్డును గ్రామ గ్రామాన పంపిణీ చేసి ప్రజలను, పార్టీ శ్రేణులను సమయత్తం చేసి కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగడతామని జైపాల్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ప్రజలు విసుకు చెందారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కనిపిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను తిట్టేందుకే పరిమితమైందన్నారు, అనంతరం బిఆర్ఎస్ నాయకులతో కలిసి జైపాల్ యాదవ్ బాకీ కార్డును ప్రదర్శించారు. బాకీ కార్డు పై గ్రామ గ్రామాన ప్రజలకు వివరించేందుకు ప్రతి కార్యకర్త సన్నతం కావాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వెల్దండ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్యప్రకాశ్ రావు, మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసింహారెడ్డి, నాయకులు వెంకటయ్య గౌడ్, నాగులు, బండారి శ్రీనివాసులు, శేఖర్, తదితరులు ఉన్నారు.

## వనపర్తి మండల జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యుల నామినేషన్ కేంద్రాలు

**వనపర్తి రూరల్ సూర్య :** వనపర్తి మండలం జెడ్పిటిసి నామినేషన్స్ వనపర్తి మండలం అభివృద్ధి అధికారి కార్యాలయంలో, ఎంపిటిసి ప్రాదేశిక సభ్యులకు చిట్యాల, చీమనగుంటపల్లి, అంకూరు, కాశింనగర్, గ్రామాల ప్రాదేశిక అభ్యర్థులు చిట్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో పెద్దగూడెం, కదుకుంట్ల, మెంటేపల్లి, రాజపేట, ఎంపీటీసీ అభ్యర్థులు పెద్దగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ , చందాపూర్, పెద్దగూడెం తాండ, సవాయిగూడెం ఎంపిటిసి అభ్యర్థులు చందాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్స్ సమర్పించాలని ఎంపీడీవో తెలిపారు. నామినేషన్ల స్వీకరణ తేదీ. 9 -10 -2025 నుండి 11 -10 -2025 నాటికి ఉదయం 10: 30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. నామినేషన్ల పరిశీలన, జాబితా ప్రకటన 12- 10- 2025 ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్స్ ఉపసంహరణ 15 ౦10-2025 ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నికల నామినేషన్స్, కేంద్రా,లు ఏర్పాటు చేసినట్లు ఉంటాయని ఎంపీడీవో రవీందర్ బాబు తెలిపారు .

## అధ్వానంగా మారిన మోడల్ స్కూల్ రోడ్డు



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ రహదారి అద్వానంగా మారింది. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా మోడల్ స్కూల్ కి వెళ్లే రహదారి పూర్తిగా మట్టి కొట్టుకుపోయి నెర్రెలు భారీ గుంతల మయంగా తయారైంది. మోడల్ స్కూల్ పాఠశాలకు చేరుకునే ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు విన్నవించిన ఎవరూ పట్టించుకోవడం లేదంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే ఉంటే మోడల్ పాఠశాల కు చేరుకునే రహదారి పూర్తిగా వర్షపునీటికీ మట్టి కొట్టుకుపోయి తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి అధికారులు చొరవ తీసుకొని మోడల్ పాఠశాలకు చేరుకునే రహదారి కి సిసి రోడ్డు నిర్మాణం చేసి మోడల్ పాఠశాల విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు. అదేవిధంగా రైతువేదికకు చేరుకునే రహదారి కూడా ఇదే కావడంతో అధికారులు అటుగా వెళ్లాలంటే జంకుతున్నారు. మండల కేంద్రానికి చేరుకోవడం ఒక ఎత్తు అయితే ఈ రహదారి వెంట వెళ్లడం మరో ఎత్తు అయిందని పలువురు వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవచూపి సీసీ నిర్మాణం ఏర్పాటు చేయాలని అధికారులు, విద్యార్థులు, మండల ప్రజలు కోరుతున్నారు.

## పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి

**- తక్షణమే క్షమాపణలు చెప్పాలి**

**- ఎంఎస్ఎఫ్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కమలాకర్ మాదిగ**



**మహబూబ్‌నగర్ పి యు సూర్యన్యూస్:** కమలాకర్ మాదిగ మాట్లాడుతూ మంత్రి పదవి రాగానే పొన్నం ప్రభాకర్‌లో దొరతనం రోజురోజుకు పెరుగుతుందని,అది నేడు అహంకారంతో మాది గలను దూషించే స్థితికి ఆయన మానసిక స్థితి దిగజారిందని బుధవారం ఓపత్రికా ప్రకటనలో తెలిపారు. కమలాకర్ మాట్లాడుతూ, పొన్నం ప్రభాకర్ అహంకారాన్ని తగ్గించుకోకపోతే తగినమూల్యం చెల్లించుకుంటారని అన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసి మాదిగ జాతిఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్ఎఫ్ మహబూబ్నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీ మెయిన్ గేట్ ముందు పొ న్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం చేసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీను మాదిగ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు, జిల్లా నాయకులు: నాగేంద్ర మాదిగ, రాజశేఖర్ మాదిగ, యశ్వంత్ మాదిగ, సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో జిల్లా అధ్యక్షులుగా బావుండ్ల వెంకటేష్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులుగా బావుండ్ల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో జిల్లా టీఎన్జీవో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి లయన్ బావండ్ల వెంకటేష్ ప్రధాన కార్యదర్శిగా ఎండి షర్ఫుద్దీన్, వై.బాలరాజు, కోశాధికారి గా ఎన్నుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు, జిల్లా కార్యవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాథమిక సభ్యుని యొక్క సమస్యలు తీర్చినప్పుడే సంఘం బలంగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ బాధ్యులు ఎన్నికల అధికారులు గోవర్ధన్ రెడ్డి, పర్వతాలు, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు, కేంద్ర సంఘ నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు, నాగర్ కర్నూల్ జిల్లా యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని నూతనంగా ఎన్నికైన నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీవో కమిటీని అభినందించారు, జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి సమస్యల సాధన గురించి కేంద్ర సంఘం ఆదేశాలను పాటిస్తూ ముందుకు పోవాలని, కార్యవర్గమంతా సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు, సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించిన జోగులాంబ గద్వాల ఏడోజోన్ డిఐజి ఎల్ఎస్ చౌహాన్



**పాలమూరు సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల ఏడో జోన్ డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయం పరిధిలోని డిపిఓ స్పెషల్ బ్రాంచ్, డిసిఆర్‌బిఏఆర్ హెడ్క్వార్టర్స్ విభాగాలను సందర్శించి, పనితీరు, రికార్డు నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ, పారదర్శకత, కార్యనిర్వహణ విధానాలను సమీక్షించారు.పోలీసు రికార్డులు, రిజిస్టర్లు, ఆఫీస్ ఫైల్స్, బలగాల హాజరు రికార్డులు, ఆయుధ నిల్వలు, వాహనాల సంరక్షణ విధానం సిబ్బంది నిబద్ధతపై డిఐజి ఎల్ ఎస్ చౌహన్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "జిల్లా పోలీసు వ్యవస్థను మరింత పటిష్టంగా ప్రజా అనుకూలంగా తీర్చిదిద్దాలని, ప్రజలతో అనుసంధానం మెరుగుపరచి, సకాలంలో స్పందించి పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరిగేలా కృషి చేయాలన్నారు. అధికారి– సిబ్బంది మధ్య సమన్వయం, నాణ్యత మరింత మెరుగుపడాలని సూచించారు. డీఐజీ గారు జిల్లాలో నేరాల నివారణ, చట్టవ్యవస్థ కాపాడటంలో పోలీసు వ్యవస్థ పోలీసు వ్యవస్థ మరింత క్రమశిక్షణతో ప్రజాసేవలో అగ్రగాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్పీడి. జానకి, ఐపీఎస్, అదనపు ఎస్పీ ఎన్. బి. రత్నం, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్,డిసీఆర్ బి.డీ ఎస్పీ రమణా రెడ్డి, ఏ ఆర్ డి ఎస్పీ శ్రీనివాసులు, ఏ. ఓ. రుక్మిణి భాయి, ఆర్ఐలు, మరియు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నె ఈశ్వరప్ప**

**- అన్ని స్థానాలలో బిజెపి అభ్యర్థులు పోటీ చేస్తారు**

**- గ్రామాలలో బిజెపి పార్టీ పటిష్టంగా ఉన్నది**



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచులు,వార్డ్ మెంబర్ స్థానాలకు బిజెపి అభ్యర్థులు పోటీ చేసి అన్ని స్థానాలలో గెలుస్తారని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప అన్నారు. బుధవారం గండీడ్ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో స్థానిక సంస్థల సన్నాక సమావేశాన్ని గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటుతుంది అన్నారు. గతంలో ఎంపీ ఎన్నికల్లో గండీడ్ మండలంలోని ప్రతి గ్రామంలో భారీ మెజార్టీని అందించి చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త క్రియాశీలంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని గ్రామాల అభివృద్ధికి కేంద్రం నిధులతోనే సాధ్యమవుతుంది అని, రాష్ట్రంలో ప్రతి ఇంటికి కేంద్రం అందించే సంక్షేమ పథకాలు చేరుతున్నాయని, గ్రామాలలో ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. జెడ్పిటిసి,ఎంపీటీసీ, సర్పంచులకు పోటీ చేసే ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పార్టీ ఆదేశానుసారం ఎంపిక చేసిన అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల బారిలో నిలుస్తారని వీరి గెలుపు కోసం ప్రతి బిజెపి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏ.వి. రాములు, గిరమోని శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ కొమిరె లక్ష్మయ్య, జిల్లా జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటేశం,మాజీ అధ్యక్షులు ప్రభు నాయక్, ఉపాధ్యక్షులు భద్రేశ్వర్, బీజేవైఎం అధ్యక్షులు రవీందర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాజేశ్వరి రెడ్డి, నర్సింలు,శ్రీనివాస్, సంగమేశ్వర్,కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై జరిగిన దాడి హేయమైనచర్య

**- దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు జి భార్గవి**



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** సుప్రీంకోర్టు సాక్షిగా మన భారత రాజ్యాంగం పైన జరిగిన దాడిగానే భావించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు జి భార్గవిఅన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినా జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ యావత్ దేశం తలదించుకునే నీచమైన చర్యగా ఆమె అభివర్ణించారు. దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిలో ఉన్నటువంటి వ్యక్తికే నేడు రక్షణ లేకుండా పోయిందని దీని అంతటికి కారణం బిజెపి మరియు ఆర్ఎస్ఎస్ దాని పరివార్ శక్తులు నిత్యం దేశంలో అసత్యాలను ప్రచారం చేస్తూ, సనాతన ధర్మాన్ని అనుసరించాలని లేనియెడల ఎంతటి హోదాలో ఉన్న వ్యక్తుల పైన కూడా దాడి చేయడానికి వెనకాడబోమని ఈ సందర్భం మనకు తెలియజేస్తుంది. ఈ దాడికి ప్రధాన కారణం జస్టిస్ బి ఆర్ గవాయి అంబేద్కర్ వాది కావడమే, రాజ్యాంగ రక్షణ కోసం నిరంతరం కృషి చేయడమే. సనాతన ధర్మం ఒక దళితుడు అత్యున్నత పదవిలో ఉండడం ఒప్పుకోదు అంతర్జాతీయ తీవ్రవాదులు దేశంపై దాడి చేస్తే సనాతనవాదులు సుప్రీంకోర్టు పై దాడి చేస్తున్నారని ఇలాంటి ఘటనలు భారత రాజ్యాంగానికి లౌకిక వాదానికి భారతదేశానికి చాలా ప్రమాదమని దేశ ప్రధానికి వ్యతిరేకంగా మాట్లాడితే దేశ ద్రోహం కింద అరెస్ట్ చేస్తున్న నేటి పాలకులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన దాడి జరిగితే ఆ వ్యక్తిని అరెస్టు చేయకుండా వదిలివేయడం హేయమైన చర్య అని సుప్రీమ్ కోర్టు పై తీవ్రవాద దాడిగా పరిగణించి దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు దేశంలో ఎక్కడ జరగకుండా కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని ఆమె అన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడిని ఖండిస్తున్నాం : జిటి శ్యామ్



**వనపర్తి టౌన్ సూర్య :** సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి పై "సనాతన ధర్మం" ముసుగులో మతోన్మాద దుర్మార్గుడు రాకేష్ కిషోర్ చేసిన దాడిని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ వనపర్తి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని జిటిశ్యామ్ అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ స్టేట్ సెక్రటరీ జిటి శ్యామ్ మాట్లాడుతూ దేశంలోని అత్యున్నత న్యాయ వ్యవస్థకు గౌరవం ఇవ్వడం ప్రతి పౌరుడి రాజ్యాంగ బద్ధ బాధ్యత. న్యాయమూర్తులపై వ్యక్తిగత, మతపరమైన లేదా విద్వేషపూరిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం. మనుస్మృతిని తమ రాజ్యాంగంగా కొనసాగించాలని కుట్రతో బిజెపి తమ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి ఇతర అనుబంధ సంస్థలు సనాతన ధర్మ రక్ష పేరుతో ప్రేరేపిస్తున్నారు. ఇటువంటి సనాతన దుర్మార్గ న్యాయవాది రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్ట్ చేసి దేశద్రోహం క్రింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. మానవ హక్కుల పరిరక్షణలో ఉన్నత న్యాయస్థానాల పాత్రను గౌరవిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కోసం అందరూ సహకరించాలని మేము కోరుతున్నాం అన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటాలి : డిఐఈఓ కౌసర్ జాన్



**మహబూబ్‌నగర్ క్రీడలు సూర్యన్యూస్:** ఎస్‌జిఎఫ్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అండర్ 19 బాయ్స్ మరియు గర్ల్స్ కబడ్డీ సెలక్షన్స్‌కి 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారని జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ డా శారద బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు సమిష్టితో ఆడి జిల్లాకు మంచిపేరు తేవాలని అన్నారు.ఎంపికైన 12 మంది గర్ల్స్, 12 మంది బాయ్స్ అక్టోబర్ 10 నుండి 12 వరకు సంగారెడ్డి లో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్ మీడియేట్ విద్య శాఖ అధికారి (డిఐఈఓ )కౌసర్ జహన్ మరియు ఎస్జీఎఫ్ సెక్రటరీ డాక్టర్ ఆర్ శారదాబాయి, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కురుమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు బాలరాజయ్య, జగన్మోహన్ గౌడ్, వేణు గోపాల్, మేరీ పుష్ప ,శ్రీనివాసులు, రమేష్, మోహన్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీలో ప్రతిభచాటాలి



**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** ఎస్‌డిఎఫ్ మహబూబ్నగర్ జిల్లా తైక్వాండో అండర్ 14 ,అండర్ 17 ,అండర్ 19 బాల బాలికలకు బుధవారం ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఎస్జీఎఫ్ సెక్రటరీ డా శారద తెలిపారు. ఎంపికలకు 25 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈరోజు గద్వాల్ జిల్లాలో జరగబోయే ఉమ్మడి జిల్లా స్థాయి టైక్వాండో కి 15 మందిని సెలక్షన్ చేశారు. ఈ సమావేశానికి డి ఐ ఈ ఓ కౌసర్ జహన్,ఎస్జీఎఫ్ సెక్రటరీ డాక్టర్ ఆర్ శారదాబాయి, వ్యాయామ ఉపాధ్యాయులు జగన్మోహన్ గౌడ్, వేణుగోపాల్, టైక్వాండో కోచ్ సురేందర్ పాల్గొన్నారు.

## పోలీస్ రెజ్లింగ్లో కాంస్య పథకం సాధించిన రాధికకు ఘన సన్మానం

### - అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి : ఎస్పి, జానకి



**పాలమూరు సూర్య న్యూస్:** 74వ ఆల్ ఇండియా పోలీస్ రెజ్లింగ్‌క్లస్టర్‌లో కాంస్య పతకం సాధించిన మహిళా పోలీస్ కానిస్టేబుల్ రాధికను ఎస్పీడి. జానకి బుధవారం అభినందించి ఘనంగా సన్మానించారు. గతనెల 20 నుండి 24వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలో జరిగిన 74వ ఆల్ ఇండియా పోలీస్ రెజ్లింగ్ క్లస్టర్ (ఆర్మ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్) %-% 2025-26 పోటీలలో తెలంగాణ పోలీస్ బృందం తరఫున అడ్డకల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ రాధిక అద్భుత ప్రతిభ కనబరిచారు. ఎస్ఎస్‌బి ప్లేయర్ సాంగీత పై పోరాటం చేసి కాంస్య పతకం సాధించారు.రాధిక విజయంపై ఎస్పీ హర్షం వ్యక్తం చేస్తూ, ఆమెను తన చాంబర్‌లో శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "రాధిక చూపిన కృషి, పట్టుదల మరియు క్రీడాస్ఫూర్తి ఇతర పోలీస్ సిబ్బందికి ఆదర్శప్రాయంగా నిలుస్తాయని, తెలంగాణ పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది క్రీడా రంగంలోనూ ప్రతిభ చాటడం ఎంతోగర్వకారణం అన్నారు. భవిష్యత్తులోను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పర్యవేక్షణ లేని రైతు వేదిక



**గోపాలపేట, సూర్యన్యూస్:** వంగడలవరిధిలోని బుద్దారం గ్రామంలో సంబంధిత అధికారులు రైతు వేదికపై పర్యవేక్షణ కొరత ఏర్పడిందని గ్రామస్తులు అంటున్నారు గత కొన్నినెలలుగా రైతు వేదిక పరిస్థితి అధ్వానంగా మారిందని తలుపులు లేకుండా ఉండడం చెత్త చెదారంతో విచ్చలవిడిగా ఎవరు పడితే వాళ్ళు ఇష్టానుసారంగా వాడుకుంటున్నారని రైతు వేదికను పట్టించుకునే వారే కరువయ్యారని అంటున్నారు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రైతు వేదిక పైన పర్యవేక్షణ చూసుకోవాలని కోరుతున్నారు.

# పత్తి చేను పనులకు పిల్లలకు తీసుకెళ్తే కఠిన చర్యలు

**- వాహనదారులకు హెచ్చరించిన ఎస్సై వెంకటేష్ గౌడ్**
**- సూర్య ఎఫెక్ట్- వరుసగా రెండవ రోజు పోలీసుల వాహనాల తనిఖీలు**





**లింగాల, సూర్యన్యూస్:** పిల్లలచే పనులు చేయించుకున్న, పత్తి చేను పనులకు పిల్లలను తీసివెళ్లిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకటేష్ గౌడ్ ప్రవేట్ వాహన యజమానులకు, డ్రైవర్లకు హెచ్చరించారు. పత్తి చేనులో పనుల నిమిత్తం కెపాసిటీకి మించి బాల కార్మికులు, విద్యార్థులను ఎక్కించుకొని వెళ్తున్నారని సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఎస్సై వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు వరుసగా రెండో రోజు బుధవారం బాకారం గ్రామంలోని కొమిటికుంట వెళ్లే రోడ్డు వద్ద ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీలను నిర్వహించారు. దసరాసెలవులు ముగిసినప్పటికీ పాఠశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులకు పత్తి చేను యజమానులు, ప్రైవేట్ వాహనదారులు డబ్బులను ఆశ చూపి ప్రతిరోజు పిల్లలను కెపాసిటీకి మించి ఎక్కువ మందిని ఎక్కించుకొని పత్తి చేనులో పనులకు తీసుకెళ్తున్నారు. కొల్లాపూర్ మండలం ఎల్లూరు, నార్లాపూరు, ముక్కిడిగుండం ప్రాంతాల నుండి లింగాల మీదుగా తెలకపల్లి మండలం జంగమోనిపల్లి, గౌరెడ్డిపల్లి తదితర ప్రాంతాలకు పత్తి చేనులో పనుల కోసం వెళ్తున్న 30 మంది విద్యార్థులను పని నుండి విముక్తి కల్పించి స్వగ్రామాలకు పంపించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పనుల నిమిత్తం పిల్లలను అక్రమ రవాణా చేయడం చట్టరీత్య నేరమని అన్నారు. బడిఈడు పిల్లలచే పనులు చేయించుకొని వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని సూచించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పిల్లలను రెగ్యులర్ గా పాటశాలకు పంపించాలని తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. బాల్యం పిల్లల హక్కుని, పిల్లలచే పనులు చేయించుకుంటే చట్టరీత్యా నేరమని అన్నారు. ఇక నుంచి పిల్లల ను పత్తి చేను పనులకు తీసుకనివెళ్లె వాహనాల యజమానులపై అదేవిధంగా పనిలో పెట్టుకున్న రైతులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ బాలరాజు, కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్లు శ్రీనివాసులు, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు




**పాలమూరు సూర్య న్యూస్:** ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వం పారదర్శకత పాటించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం మోసగించిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ఇల్లు లేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే 120 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదల ఇండ్ల కోసం పది లక్షలు ఇవ్వాలని,పాధి హామీ పథకం పని కూలి డబ్బులు వెంటనే ఇవ్వాలని, పెరుగుతున్న నిత్యవసరాల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలే జగన్, కడియాల మోహన్, వి హనుమంతు, యం రాములు, సహాయ కార్యదర్శి బాజుల పాండు, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ శివలీల, నాయకులు యాదయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటూ, ప్రాథమిక విధులను పాటించాలి




**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** విద్యార్థులు ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటూ, ప్రాథమిక విధులను పాటించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని అన్నారు. బుధవారం వనపర్తి జిల్లాలోని చిట్యాల గ్రామంలో ఉన్నమహాత్మ జ్యోతిబా పూలే సాంఘిక సంక్షేమ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు ఆర్టికల్ (14), ఆర్టికల్ (19) మరియు ఆర్టికల్ (21) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఆర్టికల్స్ ను గోల్డెన్ ట్రయాంగిల్ ఆర్టికల్స్ అంటారు అని తెలియజేశారు. అదేవిధంగా మహిళలకు, చిన్నపిల్లల కు, షెడ్యూల్ ట్రైబ్స్, షెడ్యూల్ క్యాస్ట్, వయోవృద్ధులకు, మతి స్థిమితం లేని వారికి, సామూహిక విపత్తు మరియు మానవ అక్రమ రవాణా బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు నల్సా 15100 టోల్ ఫ్రీనెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

### - డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్



**పాలమూరు సూర్య న్యూస్:** బెస్ట్ అవైలబుల్ పాఠశాలల రెండేళ్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం కింద ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో పాఠశాలల యజమానులు తల్లిదండ్రులకు లేఖలు పంపుతున్నారని, ఫలితంగా బెస్ట్ అవాయిలేబుల్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీఎస్టీ పేదవిద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్ నష్టపోకుండా చూడాలని కోరారు.లేనిచో ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో సంఘం నాయకులు సురేష్, విజయ్,ప్రవీణ్, వంశీ,భాను, రాములు పాల్గొన్నారు.

## కల్వకుర్తి వృద్ధాశ్రమం సందర్శన



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమాన్ని బుధవారం న్యాయ సేవా అధికార సంస్థ నాగర్ కర్నూల్ జిల్లా సెక్రటరీ నసీమా సుల్తానా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె వృద్ధులతో మాట్లాడి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. వృద్ధాప్యం అనేది జీవితంలో చివరి దశ అని ఈ దశలో అందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. వృద్ధులకు పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు ను పంపిణీ చేశారు. అనంతరం కల్వకుర్తిలోని సబ్ జైల్ ను సందర్శించి ఖైదీలతో మాట్లాడి సబ్ జైలులో కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వంటశాల, ఆహార పదార్థాలు, వంట సరుకులను పరిశీలించారు. ఖైదీలకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని అధికారులకు సూచించారు. ఎవరైనా న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని వారికి న్యాయ సేవ అధికార సంస్థ తరఫున ప్రభుత్వ న్యాయవాదిని ఉచితంగా నియమిస్తామని నసీమా సుల్తానా తెలిపారు. ఈ కార్యక్రమంలో జైల్ హెడ్ వార్డెన్ విజయ భాస్కర్, సిబ్బంది, వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణతో చదివితే భవిష్యత్ బంగారమే

### - ఎస్పీ రావుల గిరిధర్






**వనపర్తి, సూర్య న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం కొత్తకోట మండలం పామాపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. "తరగతిగదిలోనే మీభవిష్యత్తు ఉంది. కష్టపడి చదవాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి" అనిఎస్పీ సూచించారు. విద్యార్థినీలకు గుడ్‌టచ్ – బాడ్ టచ్, పోక్సో చట్టం, బాల్యవివాహాలపై అవగాహన అవసరమన్నారు. ఉపాధ్యాయులు పిల్లలపై ఎప్పుడూ దృష్టి ఉంచాలన్నారు. సైబర్ మోసాలపై కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. "పోలీసులమని వీడియో కాల్స్ చేసే వారికి నమ్మకపోవాలి. డిజిటల్ అరెస్ట్ అంటూ మోసాలు జరుగుతున్నాయి" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, ఎస్సైలు, వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భాగవత ప్రవచనాలు



**మల్దకల్ సూర్య న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఈనెల 8 నుండి 14 వరకు భాగవత ప్రవచనాలు పురాణ ప్రవచనాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం పరమాల సురేంద్ర చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రముఖ ప్రవచనకర్త రాయచూర్ బజ్జి జయ తీర్థ చారి భాగవత ప్రవచనాలను పురాణ ప్రవచనాలను దేవాలయ ఆవరణలోని శ్రీ శేషదాసుల మండపంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ వారం రోజులపాటు భాగవత సప్తహ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలశస్థాపన పుణ్యావాచనం శ్రీ రాముల వారి పూజ తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. ఉదయం 11:30 సాయంత్రం 6 గంటలకు భాగవత పురాణ ప్రవచనాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి, శేషదాస, వంశీయులు ధీరేంద్ర దాస్ పట్వారి అరవిందరావు, మధుసూదనాచారి, రమేష్, రవి, వెంకోబారావు, అశోక్ చంద్రశేఖరరావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

### - వందలాది మంది రోగులకు చికిత్స



**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్యన్యూస్:** **AIG Hospitals & SMV** మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఉచిత మూర్ఛ వ్యాధి, వెన్నెముక (న్యూరో సర్జరీ & మెడికల్ న్యూరో)హెల్త్ క్యాంప్ నిర్వహించడంతో వందలాది మంది రోగులు ఉచిత చికిత్సలు పొందారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ రఘు సామల, డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. హాస్పిటల్ చేపట్టిన కమ్యూనిటీ అవుట్‌రీచ్ (సమాజ సేవా కార్యక్రమం)లో భాగంగా ఈ శిబిరం నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. డాక్టర్ రఘు సామల ఉస్మానియా మెడికల్ కాలేజ్ మాజీ విద్యార్థి. ఆయన **PGIMER** నుండి **M.S.** (జనరల్ సర్జరీ), **AIIMS**, న్యూ ఢిల్లీలో నుండి **M.Ch.** (న్యూరో సర్జరీ) పూర్తి చేశారు. అదనంగా, **AIIMS**లో ఎపిలెప్సీ ఫిట్స్ మూర్ఛ వ్యాధి మరియు ఫంక్షనల్ న్యూరో సర్జరీ ఫెలోషిప్‌లు, ఢిల్లీ పారాస్ హాస్పిటల్స్‌లో స్పైన్ సర్జరీ ట్రైనింగ్, మరియు **MAX** హాస్పిటల్స్‌లో న్యూరో–ఎండోవాస్క్యులర్ ప్రొసీజర్స్‌లో ప్రత్యేక శిక్షణ పొందారు. డాక్టర్ రఘు సామల న్యూరోలాజికల్ వ్యాధులు, వెన్నెముక సంబంధిత సమస్యలు, మరియు ట్రామా మేనేజ్‌మెంట్ పై ఉచిత కన్సల్టేషన్‌లు, డయాగ్నస్టిక్ సేవలు, మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ "తెలంగాణలో ప్రతి ప్రాంతానికీ ఆధునిక న్యూరో సర్జరీ సేవలను అందించడమే మా లక్ష్యం. **AIG** హాస్పిటల్ ఆధునిక మల్టీ స్పెషాలిటీ సదుపాయాల సహాయంతో వైద్య సేవలు అవసరమైన కానీ చేరుకోలేని ప్రజలకు సులభంగా చేరాలని మా ప్రయత్నం," అని తెలిపారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ గౌడ్, సీనియర్ కన్సల్టెంట్లు డాక్టర్ కార్తిక్ (ఆర్థోపెడిక్స్) మరియు డాక్టర్ రాజేష్ (**OBG**) సమన్వయంతో ఈ శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, మరియు న్యూరోసైన్స్ విభాగాల్లో సేవలు అందించబడ్డాయి. హాస్పిటల్‌లో 24 గంటల ఎమర్జెన్సీ, **ICU, NICU, OT**, ఫార్మసీ, ల్యాబ్, ఎక్స్‌రే, **ECG**, మరియు **USG** వంటి ఆధునిక వైద్య సదుపాయాలు రోగుల కోసం అందుబాటులో ఉంచబడ్డాయి. మహబూబ్‌నగర్ మరియు పరిసర జిల్లాల నుండి వందలాది మంది రోగులు పాల్గొని, తమ ప్రాంతంలోనే ప్రపంచ స్థాయి న్యూరో సర్జరీ సేవలను అందిస్తున్నందుకు హాస్పిటల్ నిర్వహణను అభినందించారు.

**డాక్టర్ రఘు సామల గురించి :**

డాక్టర్ రఘు సామల 30కి పైగా అంతర్జాతీయ జర్నల్స్‌లో వ్యాసాలు, న్యూరో సర్జరీ సాహిత్యంలో పుస్తక అధ్యాయాలు రచించారు. ఆయన **ICRAN** (ఇటలీ), **ESTM** (దుబాయ్), **APNEUROCON** (ఇండియా) వంటి గ్లోబల్ కాన్ఫరెన్స్‌లలో ప్రసంగించారు. ఎపిలెప్సీ సర్జరీ, న్యూరో ట్రామా, మరియు రోబోటిక్ ఫంక్షనల్ న్యూరో సర్జరీలో ఆయన పరిశోధనలకు విశేష గుర్తింపు లభించింది. ఇందులో **AIG** హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ నరేష్ **SMV** హాస్పిటల్ నుండి మార్కెటింగ్ మహేందర్ రెడ్డి సుధాకర్ అద్భుతమైన ప్రచారం చేసి ఈ వైద్య శిబిరం విజయవంతం అయ్యేలా చేశారు.

## నిర్దేశించిన ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి మించి ఖర్చు చేయరాదు

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషనర్ నిర్దేశించిన ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి కంటే ఎక్కువ ఖర్చు చేయరాదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. రెండో సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచి అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ నిర్దేశించిన వ్యయం ప్రకారమే ఆయా అభ్యర్థులు ఎన్నికల ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అయితే ఎన్నికల్లో పోటీ చేసే జెడ్పీటీసీ అభ్యర్థి ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి లక్షా 50 వేలు, సర్పంచి అభ్యర్థుల ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 2లక్షల 50 వేలు (5వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీలో) అంతలోపు జనాభా ఉన్న పంచాయతీలలో లక్షా 50 వేలు మాత్రమే అని, దీనిని అనుసరించి ఆయా గ్రామ పంచాయతీలలో వార్డు అభ్యర్థుల ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 30 నుంచి 50 వేలు ఉంటుందని ఆమె వెల్లడించారు. కాగా నామినేషన్ వేసిన రోజు నుంచి ఓట్ల లెక్కింపు చివరి రోజు వరకు ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పరిగణలోకి వస్తుందన్నారు. ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితికి మించి ఖర్చు చేసిన అభ్యర్థి ఒకవేళ గెలిచినా డిసక్వాలిఫై అవుతారని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్నింటిపై అభ్యంతరాలు వ్యక్తం చేయగా, వాటిని నిబంధనల మేరకు పరిశీలించి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కూడిన అధికారుల బృందం తగు నిర్ణయం తీసుకుంటుంది అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కష్టంగా ఉన్న ఇష్టంగా చదవాలి

### - ఇంటర్ విద్య నోడల్ అధికారి వెంకటరమణ



**కోడేరు, సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నరసింహులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి జి.వెంకటరమణ హాజరై మాట్లాడారు. విద్యార్థి దశలో ఇంటర్ విద్య కీలకమని జీవితంలో స్థిరపడాలంటే ఇంటర్ విద్యలో ఎంచుకున్న సబ్జెక్టులను బట్టి ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు కావడానికి అవకాశం ఉందని, ఎంత కష్టమైన విద్యను కూడా ఇష్టంగా చదివితే విద్యార్థులు రాణించగలరని ఆయన తెలిపారు. ఇంటర్ విద్యలో సమూల మార్పులు చేసి నూతన సంస్కరణలతో నేడు ఇంటర్ విద్యా కమిషనర్ శ్రీ కృష్ణ ఆదిత్య విద్యార్థులకు మరియు సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ సిస్టం,(ఎఫ్ఆర్ఎస్) ఏర్పాటు చేశారని తద్వారా విద్యార్థుల హాజరు శాతము మెరుగుపడుటకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. కళాశాలలో క్రీడల నిర్వహణ కొరకు క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయుటకు నిధులు మంజూరు చేశారని, మరియు మౌలిక సదుపాయాల కొరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతి ఒక్క జూనియర్ కళాశాలకు నిధులు కేటాయించబడినవని వాటి ద్వారా కళాశాలకు కావలసిన గ్రీన్ బోర్డ్స్, వాష్ రూమ్స్, ఎలక్ట్రికల్ ఇతర మైనర్ రిపేర్లు చేపట్టి కళాశాలలో శుభ్రత పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వీ. లక్ష్మి ఘనంగా సన్మానించారు. ఆమె విద్యార్థుల ఉద్దేశించి ఆసక్తికరమైన ఉపన్యాసం ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ బగవేని నరసింహులు మాట్లాడుతూ కళాశాలలో తరగతి గదుల కొరతలేదని, అధ్యాపకులు చక్కగా బోధిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు రాణించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమములో రీజనల్ సెక్రటరీ ఎంఏ నిరంజన్, విస్లావత్ రాజు, కళాశాల అధ్యాపకులు పద్మావతమ్మ, వెంకట దాస్, శ్రీధర్ బాబు, రమేష్ నాయక్, ప్రవీణ్, రఫిక్ పాష, నాగుల్ మీరా, వెంకన్న, బోజ్యా నాయక్, రవి బోధ నేతల సిబ్బంది వంశీకృష్ణ, బాల నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్యాగశీలి సురవరం సుధాకర్ రెడ్డి
## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**కొల్లాపూర్/కోడేరు, సూర్య న్యూస్:** సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ మాజీ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలతో కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నివాళులర్పిం చారు. కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో మహబూబ్ ఫంక్షన్ హాల్ లో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరై వారి సేవలను కొనియాడారు. నేను 4,5 క్లాస్ లో ఉన్నప్పుడు వారు కొల్లాపూర్ శాసనసభ్యునిగా పోటీ చేయడం జరిగింది ,మా నాన్నగారు అత్యంత సన్నిహితులుగా ఉండేవారు ఆనాడు సింగోటం గ్రామంలో నుండి వారికి అత్యధిక మెజారిటీ వచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని, తన కుటుంబాన్ని ఆఖరికి తన దేహాన్ని కూడా ఈ సమాజం కోసం త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అని అన్నారు. ఆనాడు కొల్లాపూర్ నుండి శాసనసభకు వెళ్లి ఉంటే ఒక కొల్లాపూర్ కాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లా ఎంతో అభివృద్ధి చెందేదని ఎంతోమంది జీవితాలు బాగుపడేటివి అని ఎందుకంటే వారు స్వార్థం లేని వ్యక్తి అని ఆయన మాట్లాడారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అడిగిన సమాచారం తప్పని సరిగా ఇవ్వాలి
### - ఆర్టిఐ వార్షికోత్సవాల సందర్భంగా దరఖాస్తు
### - వనపర్తి జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్



**మదనాపురం సూర్య:** సమాచార హక్కు చట్టం కింద చేసుకున్న ప్రతి దరఖాస్తు కి తప్పని సరిగా సమాచారం ఇవ్వాలని ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు జి. రవికుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం -2005 పకడ్బందీగా అమలు చేసే క్రమంలో భాగంగా అక్టోబర్ 12న అవిర్భావ దినోత్సవం సందర్భంగా వారోత్సవాలను పురస్కరించుకుని ఆర్టిఐ ఆక్టివిటీస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా అధ్యక్షులు, కమిటీ అధ్వర్యంలో జిల్లాలోని పలు మండల కార్యాలయాలలో ప్రతిరోజు సమాచారం కోసం 20 నుంచి 25 దరఖాస్తులు చేయడం జరుగుతుందని అన్నారు.బుధవారం నాడు మదనాపురం మండలం ఎంపీడీవో కార్యాలయంలో సమాచారంకోసం అధికారులకు దరఖాస్తును అందజేసినట్లు తెలిపారు. అక్టోబర్ 12 వరకు జరిగే వారోత్సవాలలో ప్రతి రోజూ అన్ని శాఖల కార్యాలయాలలో దరఖాస్తుకు చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఐ ఆక్టివిటీస్ కమిటీ సభ్యులు జి.రవికుమార్, మహబూబ్నగర్ జిల్లా ఆర్టిఐ ఆక్టివిటీస్ కమిటీ సభ్యులు మంగరాయి వెంకటేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్లు పట్టివేత
## కేసు నమోదు చేసిన ఎస్ఐ కృష్ణ ఓబుల్ రెడ్డి



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** చిన్న చింతకుంట మండలంలో మంగళవారం 11గంటల సమయంలో చిన్న చింతకుంట పోలీస్ సిబ్బంది రాత్రి పెట్రోలింగ్ తిరుగుతుండగా పల్లమర్రి గ్రామ శివారులో గల ఎర్రగుట్ట నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న రెండు టిప్పర్లను పల్లమర్రి ఎర్నాళ్ళ గేటు దగ్గర ఆపి చెక్ చేయగా మట్టిని ఏలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగామట్టిని తరలిస్తున్న రెండు భారత్ బెంజ్ టిప్పర్ల టీ ఎస్38టి 2494, మరియు టిఎస్ 06యుఇ 1449 గల టిప్పర్ల యజమానులు పల్లమరి గ్రామానికి చెందిన చెందిన వడ్ల అనిల్ చారి మరికల్ గ్రామానికి చెందిన చిన్న లక్ష్మయ్య అనే వ్యక్తులను మరియు టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ కృష్ణ ఓబుల్ రెడ్డి తెలిపారు ఇట్టి టిప్పర్లను తహ సిల్దార్ కే ఎల్లన్న కు అప్పజెప్పడం జరిగిందని ఎస్ఐ తెలిపారు ఎవరైనా సరే ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని గాని ఇసుకను గాని తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## సీజేఐ గవాయ్‌పై దాడి, ప్రజాస్వామ్యంపై మతోన్మాద శక్తుల దాడి

### - ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రపై మాలమహానాడు ఆగ్రహం



**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ ) జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడికి తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సనాతన హిందూ ధర్మం పేరిట %=ూూ, దీజీూ% మద్దతుతో ఒక అడ్వకేట్ బూటు విసరడం భారత న్యాయవ్యవస్థ స్వతంత్రత, రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని ఖండించారు. దళిత సమాజానికి చెందిన గవాయ్, అంబేద్కర్ చూపిన మార్గంలో రాజ్యాంగ రక్షణకు కట్టుబడి ఉన్నారని, అలాంటి వ్యక్తిపై దాడి జరగడం అంటే అంబేద్కర్ ఆలోచనలపైనే దాడి జరగడం అని అన్నారు. ఇటువంటి సంఘటనలు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మచ్చలుగా నిలుస్తాయని, న్యాయవ్యవస్థ గోడలకే మతోన్మాదం చేరడం దేశ భవిష్యత్తుకు ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే కాషాయ శక్తులను ఎదుర్కోవడానికి ప్రతి పౌరుడు, యువత, మేధావులు, సామాజిక ఉద్యమకారులు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడే వారిపై దాడి జరగడం అంటే దేశ ఆత్మపైనే దాడి జరగడం అని పేర్కొన్నారు. రాష్ట్రపతి, ప్రధాని, హోం మంత్రి వంటి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తక్షణం ఆ అడ్వకేట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరాజు, బూరుగుల నాగరాజు సహదేవుడు, చిన్నదాసు, బర్కం రమేష్, బిజ్జ వెంకటేష్, దాసరి బాబు, ఏ. రమేష్, లేంకపల్లి శివకుమార్, పెద్దదాసు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాకిరణం -డా బాలగోపాల్



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో డా కే బాలగోపాల్ 16వ సంస్మరణ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా ఎస్సీ ,ఎస్టీ సెల్ డైరెక్టర్ పాలమూరు విశ్వవిద్యాలయం డాక్టర్ నాగం కుమారస్వామి హాజరై ప్రసంగించారు.డా నాగం కుమారస్వామి మాట్లాడుతూ డాక్టర్ కే బాలగోపాల్ జీవితాంతం బడుగు బలహీన వర్గాల కోసం పనిచేశారన్నారు .ముఖ్యంగా మానవ హక్కులకు భంగం కలగకుండా పోరాడారన్నారు .బాలగోపాల్ అనంతపురం జిల్లాలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి ఆర్ ఇ టి వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలలో పీహెచ్డీ పూర్తి చేసి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్లో ఉద్యోగంలో చేరారు. అనంతరం న్యాయ శాస్త్రంలో పట్టా పొంది న్యాయవాదిగా పేద ప్రజలకు ముఖ్యంగా గిరిజనులకు సేవ చేశారన్నారు .ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాళవి, న్యాయ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి భూమయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ కిషోర్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ కే. రాజకుమార్ డాక్టర్ వి. విజయభాస్కర్, డాక్టర్ గురు స్వామి, డాక్టర్ సిలాస్, డాక్టర్ ఎం ప్రదీప్, డాక్టర్ ఆర్ చంద్రశేఖర్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐజ మండలంలో అధికారుల వైఫల్యంతో సొంత ఖర్చులతో బ్రిడ్జి కి పనులు చేయించుకుంటున్న ప్రజలు

**- తమ గ్రామానికి రాకపోకలు నిలిచిపోవడంతో సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించిన పులికల్ బోయ రామాంజనేయులు**

**ఐజ సూర్య న్యూస్ :** అయిజ పోలోని వాగు దగ్గర తాత్కాలిక మరమ్మతులు జేసిబి తో పని చేయిస్తున్న పులికల్ రామాంజనేయులు మాట్లాడుతూ పోలోన్ని వాగు తగ్గడంతో 10 రోజులుగా 7 గ్రామాలకు బస్సుల రాకకు అంతరాయం ఏర్పడింది బస్సులు రాకకోసం సొంత ఖర్చుతో జేసిబి తో పని చేయించిన ఆయన అయిజ నుండి పులికల్ మధ్యలో పోలోని వాగు బ్రిడ్జి వర్షము తాటకి పదుల సార్లు కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డు 7గ్రామాల విద్యార్థులు బస్ సౌకర్యం లేక ఇబ్బందులను ఎదుర్కోవడంతో అప్పుచేసి మరి జేసిబి తో మరమ్మత్తులు చేయిస్తున్నాను అన్నారు. మా గ్రామాల బ్రతుకులు ఇంతే మమ్మల్ని ఎవ్వరు పట్టించుకోరు, ఎంతమంది సచ్చిన రోడ్డు పూర్తి అవ్వదు ఎన్ని రోజులు బస్ రాకున్నా బ్రిడ్జి పూర్తికాదు తూ తూ మంత్రంగా మట్టితో ఎన్నిసార్లు తాత్కాలిక రోడ్డు వేసిన కొట్టుకుపోతూనే ఉంది. ఎందుకు ఈ పాలకులు ఈ ప్రాంత నాయకులకు మా గ్రామాలు అంటే అంత చిన్న చూపు అని మండిపడ్డారు. ఏం పాపం చేశామని ఎన్నేళ్ళు ఈ కష్టాలు భరించాలి ఇంకెంత కాలం మమ్మల్ని మభ్యపెట్టి కాలం వెళ్ళదీస్తారు. ఓటు కోసం మాత్రమే మా గ్రామాల వాళ్ళు పనికొస్తామా? దయచేసి ఈ పనులు చేస్తాం చేస్తామనే మాట కాకుండా. పనులు చేసి వాగ్ధాటివచ్చి ఓటు అడగండి లేదా మొత్తం మా యువత సంఘటితం అయితే వచ్చే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి అని అధికారులను హెచ్చరించారు. దీనిని కూడా హేళన చేసి మాట్లకుండా చిత్తశు ద్ధితో పని చేసి చూపియండి. తాత్కాలిక మరమ్మతులు కాదు శాశ్వత పరిష్కారం చేసి చూపండి అన్నారు. మమ్మల్ని ఈ ప్రాంత నాయకులు బానిసలుగా చూస్తూ, గుడ్డి గొడ్లు, మాయమాటలు చెప్పి ముంచాలి అని అనుకోవడం చాలా బాధాకరం, పోలోని వాగు బ్రిడ్జి, అయిజ పులికల్ రోడ్డు పూర్తి చెయ్యండి. దయచేసి ఇప్పటికీ శిరసావాచ మిమ్మల్ని మా విద్యార్థుల భవిష్యత్తు కోసం, మా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాహనాలు నడుపుతున్నాం దానికోసం మిమ్మల్ని ప్రాధేయ పడుతున్నాం పూర్తి చెయ్యండి పనులు మహాప్రభో అంటూ వేడుకున్నారు.



## ప్రభుత్వ కళాశాలల అభ్యున్నతికి కృషిచేస్తా-డా రాజేంద్రప్రసాద్

**- అకాడెమిక్ గైడెన్స్ అధికారిగా అదనపు బాధ్యతల అప్పగింత**

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ గా సి సి ఈ తెలంగాణలో అదనపు బాధ్యతలు చేపట్టి బుధవారం కళాశాలకు విచ్చేసిన సందర్భంగా కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ,ప్రభుత్వ కళాశాలల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని, సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .ఎంవీఎస్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మావతి మాట్లాడుతూ ,మహబూబ్ నగర్ జిల్లా నుండి ఏ జీఓ గా బాధ్యతలు చేపట్టినందుకు సంతోషంగా ఉందని ఆ కళాశాల అధ్యాపకులతో కలిసి డా రాజేంద్రప్రసాద్ ను సన్మానించారు.జడ్చర్ల కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుకన్య సన్మానించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యవసాయ అధికారినిగా బాధ్యతలు చేపట్టిన రాధమ్మ



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం వ్యవసాయ అధికారినిగా రాధమ్మ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గండీడ్ వ్యవసాయ అధికారిగా పనిచేసిన రాంపాల్ పదోన్నతి పై మహబూబ్నగర్ డివిజనల్ అధికారిగా వెళ్లడంతో, మహమ్మదాబాద్ వ్యవసాయ అధికారి నరేందర్ గండీడ్ మండలానికి ఇంచార్జి అధికారిగా పనిచేశారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేసిన రాధమ్మ మండల వ్యవసాయ అధికారినిగా పదోన్నతి పై గండీడ్ కు రాగ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గండీడ్ మండలంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

## 10న పియులో యోగా పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**మహబూబ్‌నగర్ క్రీడలు పియు సూర్యన్యూస్:** పాలమూరు యూనివర్సిటీ క్రీడా విభాగం లో సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ లో పాలమూరు యూనివర్సిటీ తరపున పాల్గొనే యోగ పోటీలకు స్త్రీ మరియు పురుష విభాగంలో ఎంపికలను %వవ% నెల 10న నిర్వహిస్తున్నట్లు పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు తమ కళాశాల బోనాఫిడ్ మరియు ఎలిజిబిలిటీ ఫామ్ ను తీసుకురావాలని తెలిపారు. క్రీడాకారుల వయసు 17 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు వారు అర్హులు. అలాగే ప్రతి కాలేజీ నుండి 5 గురు చొప్పున రావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ , రిజిస్ట్రార్ ప్రొఫెసర్. పూస రమేష్ బాబు పాల్గొంటారని తెలిపారు. ఎంపిక అయిన క్రీడాకారులు వెల్స్ యూనివర్సిటీ చెన్నై మరియు స్వయస యూనివర్సిటీ కర్ణాటక లో నవంబర్ 24 నుండి 28 వరకు జరుగు పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థి వరుణ్



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి వరుణ్ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు చైర్మన్ నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా మా పాఠశాల నుండి మయూర్ అనే విద్యార్థి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన వరుణ్ ను శ్వేత విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుహార అభినందించారు.

## నేటి నుండి ప్రారంభం కానున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్స్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి.. అదనపు కలెక్టర్ యాదయ్య...



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** అక్టోబర్ 9 నుండి ప్రారంభం కానున్న స్థానిక సంస్థల నామినేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి నామినేషన్ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. గురువారం ఉదయం నుండి వనపర్తి జిల్లాలోని 8 మండలాలకు సంబంధించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్ ఫారం స్వీకరణ ప్రక్రియ ఏ విధంగా ఉంటుంది, ఫారంలో పూరించాల్సిన అంశాలు ఏమిటి, రిటర్నింగ్ అధికారి హాలులో నామినేషన్ వేసేందుకు ఎంతమందిని అనుమతించాలి, పరిశీలించాల్సిన అంశాలు ఏమిటి అనే విషయాలను మరోసారి అవగాహన కల్పించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**కొల్లాపూర్/ కోడేరు, సూర్య న్యూస్ :** కోడేరు మండలం లోని నర్సాయిపల్లి గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జంబుల బీమ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అదేవిధంగా ఆయా పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ సత్యం యాదవ్ ఆధ్వర్యం లో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, మరియు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి సమక్షం లో బీఆర్ ఎస్ పార్టీ లో చేరారు. అదేవిధంగా పెద్దకొత్తపల్లి మండలం తిర్నంపల్లి గ్రామం కు చెందిన వివిధ పార్టీ చెందిన 20 మంది నాయకులు బీఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులుతదితరులు ఉన్నారు.

## పేటలో ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను,పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహిం చడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో నారాయణపేట పోలీసులు గోపాల్, రవి కుమార్ లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## ఒంటిపై నిప్పు అంటించుకుని మహిళ ఆత్మహత్య



**గోపాల్పేట సూర్య :** ఏదుల మండల కేంద్రానికి చెందిన కాతోజు గీత (32) వంటిపై టార్పెంటైల్ పోసుకొని నిప్పుంటించుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన రామాచారి గత 15 సంవత్సరాల క్రితం గీత తో వివాహమైంది వారికి ఒక ఆడ మగ పిల్లల సంతానం అయితే ఏడో తేదీ గీత భర్త రామాచారి తో గొడవపడి క్షణికావేశంతో ఇంట్లోకి వెళ్లి గడియ పెట్టుకొని టార్పెంట ఆయిల్ ఒంటిపై పోసుకొని నిప్పు అంటించుకున్నది మంటలకు తట్టుకోలేక ఇంట్లోనుండి గడియ తీసుకొని బయటికి రాగా భర్త చుట్టుపక్కల వాళ్ళు మంటలను ఆర్పి వనపర్తి ప్రభుత్వం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు అన్న నరసింహ చారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## నడి రోడ్డుపై ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్న తాండూర్ మహబూబ్ నగర్ డిపో ఆర్టీసీ బస్సులు




**మహమ్మదాబాద్ సూర్య న్యూస్ :** తాండూర్ పరిగి మహబూబ్ నగర్ ఆర్టీసీ బస్సులలో నిత్యం వందలాది మంది ప్రయాణించే ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుంది. దేశాయిపల్లి బస్టాండు లోపలికి బస్సులు రావాలంటే బస్సు డ్రైవర్లు వెనుకడుగు వేస్తున్నారు. విద్యార్థులు ప్రయాణికులు నడి రోడ్డుపై ఆపిన బస్సు ఎక్కాలంటే ప్రయాణికులు పరిగెత్తి ఎక్కవలసి వస్తుంది. మహబూబ్ నగర్ తాండూర్ డిపోమేనేజర్ నిర్లక్ష్యంతోనే బస్సులు బస్టాండ్ లోపలికి రాకపోవడం జరుగుతుంది. బస్టాండు లోపలికి పోనీ బస్సు డ్రైవర్లపై డిపోమేనేజర్లు చర్యలు తీసుకొని బస్సులు నడుపుతున్న డ్రైవర్లకు బస్టాండ్ లోనే ప్రయాణికులని ఎక్కించుకోవాలని. డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలని, ప్రయాణికులు కోరారు.

## రోడ్డుపై మురుగునీరు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని పోమాల గ్రామంలో గల శ్రీనగర్ కాలనీలో మురుగు కాలువలు లేక రోడ్డంతా నీరు పారుతోంది. గత కొన్ని నెలల నుండి డ్రైనేజీ నీరంతా కాలనీ ప్రధాన రోడ్డుపైన మురుగునీరు నిలిచి ఉండటం వలన శ్రీనగర్ కాలనీవాసులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షంవచ్చినా, గృహ అవసరాలకు ఉపయోగిస్తున్న నీరంతా అక్కడికి చేరి మడుగును తలపి స్తోందన్నారు. దీంతో రోడ్డుపై నిలిచినా మురుగునీటిపై దోమలు, ఈగలు చేరడం వలన కాలనీవాసులు డెంగ్యూ,మలేరియా మొదలైన ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ ప్రధాన రహదారిని శ్రీనగర్ కాలనీవాసులు, తిమ్మాయపల్లి,కేశరావుపల్లి, కొల్లూరు, జాకారం, గుంజలపహాడ్, పలు తాండలు మండల కేంద్రానికి,జిల్లా కేంద్రానికి రాకపోకలకై ఉపయోగిస్తుంటారు. అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కాలనీ పెద్ద,గుట్టమీది నరసింహులు కోరారు.

## మూలనపడ్డ గ్రామపంచాయతీ ట్రాక్టర్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** గత రెండు నెలలుగా మండల పరిధిలోని కేశవరావుపల్లి గ్రామంలో చెత్తను సేకరించే,పంచాయతీ ట్రాక్టర్ టైర్లు పాడైపోయి మూలనపడిందని, గ్రామస్తులంటున్నారు. దీంతో గ్రామంలో ఎక్కడి చెత్త అక్కడే ఉండి,పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని,అధికారులు తక్షణ చర్యలు చేపట్టి,గ్రామంలో పారిశుధ్యని గాడిలో పెట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా ,గ్రామపంచాయతీ ట్రాక్టర్ టైర్లు పనిచేయడం లేదని,దీంతో గ్రామంలోని వేరే ట్రాక్టర్ తో పారిశుధ్య పనులు చేపడుతున్నామని,త్వరలోనే గ్రామపంచాయతీ ట్రాక్టర్ బాగు చేస్తామన్నారు.

## సందేరాళ్ళ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి అందజేత



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో శ్రీశ్రీ శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జై నడిగడ్డ యువత ఆధ్వర్యంలో మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఆదేశాల మేరకు తాటికుంట గ్రామంలో బుధవారం ఎద్దుల బండ్ల గిరక, సందే రాళ్ల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మొదటి బహుమతి గెలుపొందిన దాతలకు బహుమతి అందజేసిన మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విరేష్ గౌడ్, జై నడిగడ్డ యువత మండల అధ్యక్షుడు పెద్ద మధుసూదన్ గౌడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## నేటి నుండి ఎంపీటీసీల,జడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ

నవాబుపేట్ సూర్య న్యూస్ : నేటి(గురువారం)నుంచి మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలకు,జడ్పీటీసీ స్థానానికి పోటీ చేసే అభ్యర్థుల నుంచి ఉదయం 10:30నిమిషాల నుండి నామినేషన్ల స్వీకరిస్తామని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ...జడ్పీటీసీ స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తును మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని,అలాగే ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తును,మండల పరిధిలోని కొల్లూరు, నవాబుపేట, యన్మన్ గండ్ల, కారుకొండ, లోకిరేవు క్లస్టర్లలో సమర్పించాలని ఆయన అన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ తరగతులు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో రైతు వేదికలో నందు బుధవారం ఎంపిటిసి, జడ్పిటిసి రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ నిమిత్తం ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ తరగతులు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంఈఓ జి సురేష్, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ: ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని, బ్యాలెట్ పత్రాలతో జరిగే ఎన్నికలకు పారదర్శకంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులే కీలకమని,నోటిఫికేషన్ నామినేషన్ల ప్రక్రియను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సమయంలో తగు జాగ్రత్తలు పకడ్బందీగా తీసుకోవాలని అన్నారు.

# భార్యను హత్య చేసిన భర్త రిమాండ్ కి తరలింపు

## - డీఎస్పీ నల్లపు లింగయ్య




**మక్తల్ సూర్య న్యూస్ :** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సత్యారం గ్రామంలో భార్యను కత్తి తో పొడిచి ,గొంతు కోసిన మహిళా హత్య కేసులో నిందితుడు కృష్ణారెడ్డిని నాలుగు రోజుల్లోనే రిమాండ్ కి తరలించినట్టు డీఎస్పీ లింగయ్య తెలిపారు.బుధవారం మక్తల్ పోలీస్ స్టేషన్ లో సీఐ రామ్ లాల్, ఎస్ఐ భాగ్య లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ లింగయ్య మాట్లాడారు. కర్నూల్ పట్టణానికి చెందిన కృష్ణారెడ్డితో మక్తల్ మండల పరిధిలోని సత్యారం గ్రామానికి చెందిన వినోదకు 12 సంవత్సరాల క్రితం పెళ్లి జరిగింది. వీరి వివాహం జరిగిన తరువాత ఏడాది కూడా తనతో భార్య కాపురం చేయలేదని.. భార్య పుట్టింటి వద్దనే ఉంటుందని, తరుచూ ఇతరులతో ఫోన్ లో మాట్లాడుతుండేదని పలు మార్లు ఇద్దరి మధ్య గొడవ జరిగింది. తన అత్తారింటికి దసరా పండుగకు వచ్చి తన భార్యను ఒంటరిగా ఉన్న సమయంలో గొడవ పడి.. పొలం వద్ద కత్తితో పొడిచినట్టు నిందితుడు కృష్ణారెడ్డి ఒప్పుకున్నాడని డీఎస్పీ లింగయ్య తెలిపారు. మరోవైపు నిందితుడిపై హైదరాబాద్ లోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో గంజాయి, హత్య కేసులున్నట్టు తెలిపారు.సత్యారం గ్రామానికి చెందిన తిప్పమ్మ కూతురును అల్లుడు దారుణంగా హత్య చేశాడని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడి కోసం సెర్చ్ చేస్తుండగా.. స్వస్థలమైన కర్నూల్ కి స్కూటీ పై వెళ్తుండగా భూత్పూర్ హైవే పై పట్టుకొని విచారించారు పోలీసులు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. హత్య కేసులో నిందితుడిని పట్టుకునేందుకు సహకరించిన మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి,మాగనూర్ ఎస్సై అశోక్ బాబు, క్రైం స్టాఫ్ అశోక్, నరేష్, శ్రీకాంత్,శశీధర్ గౌడ్,ఎచ్ జి శ్రీహరి గౌడ్ లను డీఎస్పీ అభినందించారు.

# మత విష సంస్కృతికి పరాకాష్ట.. దిష్టిబొమ్మ దహనం తో సిపిఐ నిరసన...




**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** దేశంలో మత విష సంస్కృతికి పరాకాష్ట సుప్రీంకోర్టు సిజె గవాయిపై న్యాయవాది బూటుతో దాడికి ప్రయత్నించమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ విమర్శించారు. బుధవారం సాయంత్రం సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు సిజే గవాయి పై బూటుతో దాడికి యత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ దిష్టిబొమ్మను వనపర్తి అంబేద్కర్ చౌక్ లో దహనం చేసి నిరసన తెలిపారు. దాడి ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. మతోన్మాదం నశించాలని, న్యాయవాదిపై దేశద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. మాట్లాడుతూ.. సీజే సనాతన ధర్మం కు మద్దతు పలకలేదన్న ఆక్రోశన్తో దాడికి ఎక్కించటం మతోన్మాద విష సంస్కృతికి నిదర్శనమన్నారు. గత ఏ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటన జరగలేదన్నారు. బిజెపి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని దాని ఫలితమే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. బిజెపి పాలనలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే భద్రత కరవైందని, సామాన్యుడి భద్రత సంగతి ఏంటని ప్రశ్నించారు. ఇందుకు బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని, అసమర్ధ పాలన పై ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కుర్మన్న, ఎన్ఎఫ్ ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, వెంకటమ్మ, అఖిల్, జ్యోతి, సుప్రియ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు ఎలా వచ్చినా ఎన్నికలకు సిద్ధం

## - ఓటర్లతోనే కాంగ్రెస్ బాకీ తీర్చాలి. - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. గోపాలపేట మండలంలోని బి ఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కోర్టు తీర్పు ఏదైనా తమ పార్టీ ఎన్నికల పోరుకు సిద్ధంగా ఉందన్నారు. "కాంగ్రెస్ నాయకులు ప్రజల జేబులు ఖాళీ చేయడం తప్ప, ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేయలేదు. వాళ్లు జారీ చేసిన హామీల ప్రకారం ఇప్పటికీ ప్రజలకి వందల కోట్లు బాకీ ఉన్నాయి" అని చెప్పారు. బాకీ కార్డులు ఆయుధాలుగా మార్చండి నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానిస్తూ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రత్యేకంగా బాకీ కార్డుల ప్రస్తావన చేశారు. ఇంటింటికీ తిరిగి బాకీ కార్డులను పంపిణీ చేసి, ప్రజలకు వారికి రావాల్సిన డబ్బులు, లబ్దులను వివరించాలన్నారు. రైతుకు ఎకరానికి ?76 వేలు, ప్రతి మహిళకు ?50 వేలు, వృద్ధులకు ?44 వేలు పెన్షన్ బకాయిలు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీలు, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం వంటి వాగ్దానాలన్నీ ఇప్పటికీ అమలు కాలేదని అన్నారు. ప్రజలే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. "ఇవి ఖాళీ మాటలుగా మిగిలినవే కానీ, అమలు చేసిన దాఖలాలు లేవు" అని విమర్శించారు. ఓటు చోరీలపై నిఘా పెట్టాలి. ఈ సందర్భంగా ప్రతి గ్రామ కమిటీ ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలన్నారు. ఓటు చోరీలు జరుగకుండా చూడడమే కాక, తప్పుడు ఓట్లు, డబ్బుతో కొనుగోలు చేసే యత్నాలను ముందుగానే గుర్తించి నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. అభ్యర్థుల ఎంపిక కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే జరుగుతుందని తెలిపారు. గతంలో జనరల్ సీట్లలో బీసీలకు అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. పార్టీ పటిష్టత కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అధ్యక్షత వహించగా, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నేతలు బాలరాజు, తిరుపతయ్య, చంద్రశేఖర్, శ్రీనివాసులు, మతీన్, శేఖర్, శ్రావణ్ కుమార్, భాస్కర్, రవి, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్టోబర్ నెలలో జరిగే ప్రపంచ ఆహార దినోత్సవం అది ఆహార దినోత్సవం కాదు ఆకలి దినంగా పాటించాలి

## - తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్




**ఐజ సూర్య న్యూస్ :** ప్రపంచ ఆహార దినోత్సవం కాదు ఇది ప్రపంచ ఆకల దినం పాటించాలి. తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ అక్టోబర్ నెలలో చేపట్టిన16 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల్ కొత్తపల్లి గ్రామంలో మహేశ్వరమ్మ ఇంటిదగ్గర ప్రపంచ ఆకలిదినం కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ మరియు ఉపాధి హామీ కూరగాయల విత్తనోత్పత్తి తోటలో పనిచేస్తున్న కూలీలు గుర్రం బాయ్ నరసమ్మ సుశీలమ్మ పద్మ కిరణమ్మ నవీన తెలుగు తిమ్మప్ప రాజరత్నము కుబేరు వీరేష్ నంద్యాల నరసింహులు నంసోను చంద్రకళ గౌతమి ఇంకా మిగతా వారందరూ 25 మంది పాల్గొని కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడి డిమాండ్లు చేయడం జరిగింది. కూలీలను కార్మికులుగా గుర్తించి కార్డులు ఇవ్వాలి. వ్యవసాయ కూలీలలు అనుప్రదేశములు ప్రమాదం సంభవించును భీమ సౌకర్యం కల్పించారు. మెరుగైన వైద్యం చూపించుకోవడానికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి కూలీలకు 5000 పెన్షన్ కూలీలకు ఇవ్వాలి కూలి పని చేసి కొట్టిం పోషించుకునే మహిళా కూలీలకు ప్రసూతి ప్రయోజనం కింద నెలకు పదివేల చొప్పున ఐదు నెలలకు 50 వేల రూపాయలు ఇవ్వాలి కుటుంబానికి జాబ్ కార్డు కాకుండా వ్యక్తిగత జాబ్ కార్డు ఒక వ్యక్తికి ?200 రోజులు పని కల్పించే జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలి అని డిమాండ్ చేశారు.

# మున్సిపల్ స్థలాలను కాపాడండి. మాజీ చైర్మన్ సత్యం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో ఉన్న మున్సిపల్ స్థలాలను కాపాడాలని మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యం అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వెనకాల ఉన్న సర్వేనెంబర్ 57/%అా%/2 లో గల 750 గజాల మున్సిపల్ స్థలాన్ని మాజీ వైస్ చైర్మన్ షాహిద్, మాజీ కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. గ్రామపంచాయతీ ఉన్నప్పుడు గతంలో మున్సిపల్ కు కేటాయించిన స్థలాన్ని ఇటీవల గత వెంచర్ నిర్వాహకుల కుటుంబ సభ్యుల పేరు మీద రిజిస్ట్రేషన్ కావడంపై ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు, మున్సిపల్ స్థలానికి ఎల్ఆర్ఎస్ కట్టడం విడ్డూరంగా ఉందని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం లేదా అని ప్రశ్నించారు, ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులు అక్రమలకు పాల్పడుతున్న వారికి సహకరించడం సరైంది కాదన్నారు, రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు ప్రభుత్వ స్థలాల, లేక ప్రైవేటు స్థలాల అధికారులకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు, గ్రామపంచాయతీ ఉన్నప్పుడు చేసిన వెంచర్ల మున్సిపల్ స్థలాలను ఆక్రమించేందుకు కొందరు తెరలేపారని అట్టి స్థలాలకు అధికారులు సహకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు, ఇప్పటికే మున్సిపల్ అధికారులకు, సబ్ రిజిస్ట్రేషన్ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు, అక్రమాలకు గురవుతున్న మున్సిపల్ స్థలాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని సత్యం పేర్కొన్నారు, కల్వకుర్తి మున్సిపాలిటీలో మున్సిపల్ స్థలాలు ఎక్కడ అక్రమాలకు గురైన ప్రజా క్షేత్రంలో ఉద్యమాలు చేస్తామని మాజీ చైర్మన్ సత్యం హెచ్చరించారు, ఆయన వెంట మాజీ వైస్ చైర్మన్ షాహిద్, మాజీ కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, నాయకులు మనోహర్ రెడ్డి, తహారాలి, బండారి శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఊట్కూర్‌లో డ్రైనేజీల శుభ్రత



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది డ్రైనేజీల శుభ్రత పనులు చేపట్టారు. వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీలలో మురుగు, చెత్త పేరుకుపోవడంతో దోమల విస్తరణకు అవకాశం ఉందని పంచాయతీ అధికారులు ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది పలు వీధుల్లోని డ్రైనేజీలను శుభ్రం చేసి, చెత్తను తొలగించారు. దీంతో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వ్యాపించే పరిస్థితులు తగ్గనున్నాయి. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రతి ఇంటి ముందు పరిశుభ్రత పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత. గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజల సహకారం అవసరం. వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు కొనసాగిస్తాం అని తెలిపారు.

## దంచి కొట్టిన వాన,ఇళ్లల్లోకి చేరిన నీరు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** బుధవారం ఉదయం నుండి విపరీతమైన ఎండగా ఉండి,సాయంత్రం నుండి వాతావరణం ఒక్కసారిగా మారి మండలంలో భారీగా దంచి కొట్టిన వాన,దీంతో మండల కేంద్రంలోను,మండల పరిధిలోని పలు గ్రామాలలో వీధులన్నీ జలమయంగా మారాయి.ఇప్పటూరు గ్రామంలో భారీ వర్షం వలన ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహణ



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల కు అద్దుకేషన్ గద్వాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి మరియు రెండవ ఆధ్వర్యంలో గద్వాల మండలం కొత్తపల్లి, గుంటిపల్లి గ్రామాల్లో మెడికల్ క్యాంపును నిర్వహించారు. పిల్లల బరువు ప్రమాణాలు పరీక్షించి, గ్రామ ప్రజలకు బీపీ,షుగర్ బ్లడ్ నమూనా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ గద్వాల ఎంఎల్టీ,ఎంపీ. హెచ్.డబ్ల్యు, శిరీష, మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారులు బోరవెల్లి పవన్ కుమార్, వీరేశం, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాలమేరకు ఇటిక్యాల మండల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం



**అలంపూర్ సూర్య న్యూస్ :** ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు నక్కలపల్లి, కొత్త దేవరపల్లి గ్రామాల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో మన ప్రజా ప్రభుత్వం - పేదల ఆపన్నస్తం. అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల గురించి, కార్యకర్తలతో మాట్లాడడం జరిగింది. ఈ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లోకి తీసుకుపోవాలని, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లకు పథకాల గురించి వివరించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎలక్షన్లు ఎంపీటీసీ, జడ్పీటిసి సర్పంచ్ ఎలక్షన్లో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి వేయించి, భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. అలాకాకుండా బిఆర్ఎస్ పార్టీకి గాని బిజెపి పార్టీకి గాని ఓటు వేస్తే మన గ్రామాల అభివృద్ధి కుంటూ పడిపోతుంది. రానున్న మూడు సంవత్సరాల్లో అధికార పార్టీకి ఓటు వేసి వేయించి గెలిపించుకుంటే , మన గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. కావున ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలుపొందించి మన గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కార్యకర్త వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొప్పుల లక్ష్మీనారాయణ రెడ్డి గారు, కొత్త దేవరపల్లి రాజ్ కుమార్, మునగాల మాజీ ఉప సర్పంచ్ తెలుగు రాంప్రసాద్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశనిర్దేశం ఇవ్వడం జరిగింది.

## పిఎందన్ ధాన్య యోజనను పకడ్బందీగా అమలు చేయాలి


**- కలెక్టర్ పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** "ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన" కార్యక్రమాన్ని పక్బందిగా అమలు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు.కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ వారి ఆధ్వర్యంలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన కు తెలంగాణ రాష్ట్రం నుంచి నారాయణపేట జిల్లా ఎంపిక అయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ వీసీ కి హాజరయ్యారు. ఈ వీసీ లో కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది 'ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన' లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంభించడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణ లభ్యతను సులభతరం చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న వ్యవసాయ అనుబంధ శాఖల కార్యక్రమాలన్నీ సమన్వయంతో నిర్వహణ చేయవలసి ఉంటుందని.. అన్ని శాఖల సమన్వయం కోసం చేయవలసిన యాక్షన్ ప్లాన్, విధివిధానాల గురించి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వ్యవసాయ, మత్స్య, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులకు దిశ నిర్దేశం చేస్తూ పిఎండిడికెవై కార్యక్రమానికి మన జిల్లా ఎంపికైనందున అధికారులందరూ సమన్వయంతో పనిచేసి త్వరలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని.జిల్లాను కార్యక్రమ కార్యాచరణలో అగ్రగామిగా నిలపాలని సూచించారు. ఈ వీసీ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, డి ఆర్డీ ఓ మొగులప్ప, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్కల దాడిలో 8 మందికి గాయాలు





**మల్దకల్ సూర్య న్యూస్:** పిచ్చికుక్కల దాడిలో ఎనిమిది మందికి గాయాలైన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు: మల్దకల్ మండలం పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామంలో బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో రెండు పిచ్చి కుక్కలు స్థానికులపై దాడి చేశాయి. ఎస్సీ కాలనీ వరకు రెండు కుక్కలు స్వైర విహారం చేయడంతో తిమ్మప్ప, అమీర్ కూతురు యాస్మిన్, శాన్సి, ప్రమోద్ తో పాటు మరో నలుగురిని కరిచాయి. వీరందరూ ఐజ ప్రభుత్వ ఆసుపత్రికి పోతే సరైన వైద్య సదుపాయం లేక అరకొర వైద్యం చూసి గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి పంపించారు. ఐజలో అందుబాటులో లేని వైద్య సిబ్బంది, అందుబాటు లేని 108 అంబులెన్స్ దీనిపై జిల్లా వైద్య శాఖ అధికారి, జిల్లా కలెక్టర్ స్పందించి ఐజ ప్రభుత్వ ఆసుపత్రికి సరైన వైద్య పరికరాలు తగిన సిబ్బంది ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రులకు కావలసిన సౌకర్యాలు అందించాలని ప్రజలు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ శ్రావణి తల్లిదండ్రులకు ఐదు లక్షల భీమా చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖకు చెందిన కానిస్టేబుల్ శ్రావణి గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆమె కుటుంబానికి 5,00,000/- రూపాయల చెక్ ను బుధవారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆమె తల్లి దండ్రులకు అందజేశారు. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నుండి గతంలోనే పది లక్షలు రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వగా, ప్రస్తుతం చీఫ్ ఆఫీస్ వెల్ఫేర్ గ్రూప్ పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ లో భాగంగా, శ్రావణి తల్లిదండ్రులు ఇంద్రమ్మ, ఈశ్వరయ్యలకు రూ. 5,00,000/- (ఐదు లక్షలు) చెక్కును జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఈ సహాయం వారి కుటుంబానికి కొంత భరోసానిస్తుందని, జిల్లా పోలీస్ శాఖ తరపున శ్రావణి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, భవిష్యత్తులో అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. సతీష్ కుమార్, ఆఫీస్ సూపరింటెంట్ బి. నాగమణి, సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, మరియు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కానిస్టేబుల్ శ్రావణి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ మండలంలో ఎంపీటీసీ-జెడ్పీటీసీ ఎన్నికల ఉత్కంఠ ప్రారంభం.

**- నామినేషన్లతో వేడి పుట్టించిన రాజకీయ సమీకరణాలు**

**- ప్రజల ఆశయం - సేవాస్ఫూర్తితో పనిచేసే నాయకుడే ముందుకు రావాలి**

**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వేడి మొదలైంది. గ్రామాల్లో రాజకీయ చర్చలు ఉధృతంగా సాగుతుండగా, అభ్యర్థుల మధ్య ఏసీలలో నువ్వా-నేనా అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. శ్రీరంగాపూర్-1 ఎంపీటీసీ పరిధిలో జానంపేట, నాసంపల్లి, వెంకటాపూర్ గ్రామాలు ఉండగా, స్థానికంగా ఎవరు బరిలోకి దిగుతారనే ఆసక్తి నెలకొంది. ఇక శ్రీరంగాపూర్-2 పరిధిలో తాటిపాముల, కంబాలాపూర్, నాగరాల గ్రామాల్లో బీసీ వర్గం నుంచి పోటీదారులు రంగంలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నారు. రేపటినుంచి ప్రారంభమయ్యే నామినేషన్లతో మండలంలో రాజకీయ జోరుగా మారింది. ఊరికి సేవ చేయాలనే తపనతో, సమైక్యతా భావంతో ముందుకు వచ్చే నాయకులకే ప్రజలు మద్దతు ఇవ్వాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు. పార్టీ రంగులు పక్కనపెట్టి, ఊరి అభివృద్ధి కోసం పని చేసే అభ్యర్థులే గెలవాలి" అనే అభిప్రాయం గ్రామస్థులలో స్పష్టంగా వినిపిస్తోంది. అభ్యర్థులు ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారం చూపగల దృక్పథం కలిగి ఉండాలని ప్రజలు సూచిస్తున్నారు. మండల పరిషత్ టెరిటోరియల్ కానిస్టిట్యూవెన్సీ (ఎంపీటీసీ) సభ్యుడు అంటే కేవలం రాజకీయ ప్రతినిధి కాకుండా, గ్రామాల అభివృద్ధి దిశలో సేతగా నిలబడే నాయకుడని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, రహదారుల అభివృద్ధి వంటి అంశాలను అధికారులు ముందు ఉంచి సాధించగల సామర్థ్యం ఉన్న నాయకుడే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోగలడని స్థానికులు అభిప్రాయపడ్డారు. అన్నీ సిద్ధమవుతున్న నేపథ్యంలో, నామినేషన్ల దశతో పాటు శ్రీరంగాపూర్ మండల రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారనున్నాయి.

## అనంతసాగర్ పాఠశాల తనిఖీ చేసిన డిఈఓ



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండల పరిధిలోని అనంతసాగర్ పాఠశాలను డీఈవోరమేష్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు, విద్యార్థులతో మాట్లాడుతూ వారి సామర్థ్యాలను పరిశీలించారు, అదేవిధంగా మధ్యాహ్నం భోజనం వంటకాలు పరిశీలించారు, విద్యార్థులలో క్రమశిక్షణ పెంచి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు, నాణ్యతగా వంటకాలు చేయాలని చేపట్టాలని సూచించారు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిగలకు 18% రిజర్వేషన్ కల్పించాలి

**- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి వినతి పత్రం అందచేసిన ఎఐసిసి కార్యదర్శి ఎస్.ఏ.సంపత్ కుమార్**





**అలంపూర్ సూర్య న్యూస్ :** బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కలిసి రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిగలకు 18 % శాతం రిజర్వేషన్ అమలు చేసి దానికి అనుగుణంగా సీట్లను కేటాయించాలని ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ సంపత్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ తో పాటు విద్యాశాఖ కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కొండేటి మల్లయ్య, మామిడి గోపి, తదితరులు ఉన్నారు.

## ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులదే ప్రధాన పాత్ర

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు ముఖ్య భూమిక పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్/ ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో రిటర్నింగ్ అధికారుల సమావేశం నిర్వహించి వారి బాధ్యతలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో 13 జడ్పిటిసి, 136 ఎంపీటీసీ స్థానాలకు గాను రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే జిల్లాలోని 272 గ్రామ పంచాయతీ లకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అయితే నామినేషన్ల ప్రక్రియ ను వీడియోగ్రఫీ తీయించాలని, నామినేషన్ లో అభ్యర్థి సంతకాలు లేకపోతే, సరైన ధ్రువపత్రాలు జత చేయకపోతే రిటర్నింగ్ అధికారులు గుర్తించి సరి చేయాలని, వీలైనంతవరకు నామినేషన్ తిరస్కరణకు గురి కాకుండా చూడాలని ఆర్ వో లకు కలెక్టర్ సూచించారు. నామినేషన్ వేసేందుకు 100 మీటర్ల దూరంలో కేవలం ఒకే వాహనం వచ్చేందుకు అనుమతి ఉంటుందని, నామినేషన్ వేసే గదిలో ముగ్గురు కంటే ఎక్కువ మంది వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ల పరిశీలన, అప్పీలు,ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, అభ్యర్థుల బీ ఫామ్ తదితర విషయాల గురించి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వా ర్ క్లుప్తంగా వివరించారు. ఎన్నికల నియమావళిలోని ప్రతి పేజీని ప్రతి అక్షరాన్ని చదువుకొని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆర్వోలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, అన్ని మండలాల ఆర్వోలు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకుందాం

**- డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



**మహబూబ్‌నగర్,సూర్య ప్రతినిధి:** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకుందామని డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడెక్కడ ఓట్ చోరీ జరిగిందనే విషయాలను రాహుల్గాంధీ ఆధారాలతో సహ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. ఓటు చోరీని అరికట్టాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉందన్నారు. ఓటు చోరీపై ఏఐసీసీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమంలో గ్రామస్థాయి నుంచి విజయవంతం చేయాలని కోరారు. దేశంలో వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ దేశంలో వ్యవస్థలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఐసీసీ నేతృత్వంలో ఓట్ చోరీపై సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పార్టీలకతీతంగా ప్రతి గ్రామంలో 100 మందిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని కోరారు. పార్టీ ఇచ్చే కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరుకావాలని డీసీసీ అధ్యక్షులు అన్నారు. కార్యక్రమాలకు కొంతమంది దుమ్మా కొదుతున్నారని, భవిష్యత్తులో కాంగ్రెస్ తరపున సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్లుగా నిలబడాలనుకునే వారు పార్టీ కార్యక్రమాలకు రాకుండా ఇంట్లో కూర్చొని బీఫామ్ లు వస్తాయన్నది పగటికలలు అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, నాయకులు వినోదకుమార్, జహీర్ అ అక్తర్ , ఎన్పి.వెంకటేశ్, సీజే బెనహర్, వసంత, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, పయాజ్, అజ్మత్ అలీ, అవేజ్, అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 'బాకీ కార్డు' విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం

**- ప్రతి గడపకు బాకీ పడ్డారు**

**- సర్కార్ బాకీలపై ఓట్లడుగే కాంగ్రెసోలను నిలదీయాలి**







**కృష్ణ సూర్య న్యూస్ :** తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందనే వివరాలతో కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన బాకీ కార్డును తీసుకొచ్చామని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని క్షీరలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ సర్కార్ మోసాల బాకీ కార్డులను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విడుదలచేసి ఇంటింటికి తిరుగుతూ కార్డులు పంపిణీ చేశారు. విలేకరులతో మాట్లాడుతూ అబద్ధపు 6 గ్యారెంటీల హామీలతో అధికారం చేతబట్టిన కాంగ్రెస్ సర్కార్ 22 నెలలు కావస్తున్నా ఏఓక పథకం అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసగించి త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ఓట్లు అడగటానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. మహిళలకు రూ.2500 హామీ కింద ఒక్కొక్కరికి రూ.55 వేలు, వృద్ధులకు పెన్షన్ నెలకు రూ.4 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, వికలాంగులకు పెన్షన్ రూ.6 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీ, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12వేలు 2 ఏండ్లకు రూ. 24 వేలు,రైతులకు రుణమాఫీ రూ2 లక్షల,వరి బోనస్రూ.500 బాకీ,విద్యా భరోసా కార్డ్ కింద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడినట్లు మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి విధి తిరుగుతూ ఇంటి గడప గడపకు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసి ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. వివిధ పథకాల ద్వారా ప్రజలకు కాంగ్రెస్ బాకీ పడ్డ డబ్బులు చెల్లిస్తేనే ఓటు వేస్తాం అని మీ ఇంటికి ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నీలదీయమన్నారు. అమలుకు నోచుకొని హామీలిచ్చి ప్రజలను మోసగించిన కాంగ్రెస్‌కు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఈనయవంచక కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయి మళ్ళీ కేసీఆర్ పాలనా కావాలని కోరుకుంటున్నారన్నారు. స్థానికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేసి సత్తా చాటాలన్నారు. లక్ష్మీ వెంకటేశ్వర స్వామిఆలయంలో స్వామి వారిని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి దర్శించుకున్ని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్,మాజీ జిల్లా సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు వై.శివప్ప, సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, నాయకులు రాజుల ఆశి రెడ్డి, మోనేష్, ఎల్లారెడ్డి, శంకర్ నాయక్, అశోక్ గౌడ్, అబ్దుల్ ఖాదర్, తిప్పయ్య, భీమ్, నర్సింహ రెడ్డి, రమేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆస్ట్రో ల్యాబ్‌తో విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెంచాలి

**- కలెక్టర్ విజయేందిర**



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయి,కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ,ఆస్ట్రో ల్యాబ్‌ను బుధవారం ప్రభుత్వ మాడల్ బేసిక్ పాఠశాలను సందర్శించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆస్ట్రో ఫిజిక్స్ ఉపాధ్యాయుడు మిశ్రా కలెక్టర్‌కు ఈలాబ్‌లో ఉన్న టెలీస్కోప్ మరియు 42 రకాల ప్రయోగాలు, నక్షత్రశాల మరియు గ్రహాల గురించి ఏవిధంగా ఈలాబ్‌ను ఉయోగిం చవచ్చు అనే విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ దుంకు డు శ్రీనివాస్, సిఎంఓ సుధాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బాసిత్ పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757